సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్

హయత్‌నగర్, జూలై 7 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ అన్నారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్, ఓల్డ్ విలేజీలోని ముదిరాజ్ బస్తీలో డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమలు వృద్ధిచెంది మలేరియా, మెదడు వాపు, చికెన్ గున్యా వ్యాప్తి చెందే అవకాశముందన్నారు. బస్తీల్లో దోమలువ్యాప్తి చెందకుండా సంపులు, కూలర్లు, డ్రమ్ములు, పూల కుండీలు, పాతబడిన వస్తువుల్లో నీటి నిలువలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ మార్పుల వల్ల గోరువెచ్చని నీటిని మాత్రమే తాగాని సూచించారు. డివిజన్ ప్రజలు చెత్తాచెదారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆటోల్లో మాత్రమే వేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పట్ల సామాజిక బాధ్యత కన్నా వ్యక్తిగ త బాధ్యత ఉన్నప్పుడే ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉంటారని వివరించారు. ప్రతిఒక్కరూ విధిగా తమ తమ ఇంటి పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, సీనియర్ ఎంటమాలజిస్టు రజిని, సిబ్బంది, నాయకులు ఆయా కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



హయత్‌నగర్ ఓల్డ్ విలేజ్‌లో వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్, చిత్రంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

నాగోల్ డివిజన్‌లో చైన్‌స్నాచింగ్..

మన్సూరాబాద్, జూలై 7: బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఓ మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును అపహరించుకు పోయారు. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్ డివిజన్ పరిధి లక్ష్మీనర్సింహా స్వామి కాలనీకి చెందిన సుక్కమ్మ వాచ్‌మెన్‌గా పని చేస్తుంది. ఆదివారం ఉదయం ఓ శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుంది. కాలనీలోని ఇంటి సమీపంలోకి రాగానే బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు సుక్కమ్మ మెడలోని మూడు తులాల బంగారు గొలుసును అపహరించుకుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నూతన కార్యవర్గం..

నూతనంగా ఎన్నికైన శ్రీరామహిల్స్‌కాలనీ కార్యవర్గం

మన్సూరాబాద్, జూలై 7: మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీరామహిల్స్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చర్ల జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డక్యానాయక్, కొత్త రాజశేఖర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా బోడిగి స్వామిగౌడ్, కార్యదర్శిగా పి. శరత్‌చంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా పాండు, వై.సతీష్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మంగ అరుణ్, సీహెచ్. శివలింగం, కోశాధికారిగా ఎం.వెంకట్‌రెడ్డి, సంస్కృతిక కార్యదర్శులుగా నల్ల రాము, టి. రామలింగం, కార్యవర్గ సభ్యులుగా ఆర్. తిరుమల్‌రెడ్డి, నాగిరెడ్డి, పరిపూర్ణాచారి, బి. బుచ్చయ్య, బి. దయానంద్ ఎన్నికయ్యారు.

దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు కార్యవర్గం



సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ప్రమాణ స్వీకారం చేసిన దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయం నూతన పాలకవర్గం చైర్మన్ శ్యాంకుమార్, సభ్యులు, చిత్రంలో మాజీ చైర్మన్ గుండ మల్లయ్య, తదితరులు

ఎల్బీనగర్, జూలై 7: దక్షిణ షిర్డీగా బాసిల్లుతున్న దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు నూతన పాలకవర్గం చైర్మన్‌గా బీవీ శ్యాంకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. దేవాలయ నూతన పాలకవర్గం సభ్యులు ఆదివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే..సాయిబాబా దేవాలయం ట్రస్టు ఎన్నికలు ప్రతిసారి ప్రతిష్టాత్మకంగా జరిగేవి.. ఈ సారి మాత్రం ట్రస్టు పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది.

నూతన పాలకవర్గం ..

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయం నూతన పాలకవర్గం చైర్మన్‌గా బీవీ శ్యాంకుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్. శివశంకర్‌రావు, పి. వీరప్ప, ప్రధాన కార్యదర్శిగా రఘుకుమార్, సంయుక్త కార్యదర్శులుగా కోడి రాజశేఖర్, బి.కిరణ్‌కుమార్, కోశాధికారిగా పూర నర్సింహా గుప్తా, కార్యవర్గ సభ్యులుగా పద్మాకర్ ఆత్రే, ఎం. శ్యామలరావు, సాయికృష్ణ షిండే, పి.కృష్ణవేణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. సాయిబాబా ఆశిస్సులతో దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గుండ మల్లయ్య , మాజీ చైర్మన్‌లు బచ్చు గంగాధర్, వనం యాదయ్య, వనం రంగయ్య, ఈవీవీ నాగేశ్వర్ రావు, వి. బాబురావు, వీవీ రవికుమార్, ఎస్‌వీపీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

ఏపీ సీఎం చంద్రబాబునాయుడును కలిసిన టీడీపీ నేత జగదీశ్వర్‌రెడ్డి

కందుకూరు, జూలై 7 : టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలోని రాచులూరు గ్రామానికి చెందిన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బేతు జగదీశ్వర్‌రెడ్డి ఆదివారం చంద్రబాబును కలిశారు. పార్టీ కోసం పని చేస్తే గుర్తింపు ఉంటుందని, కష్టకాలంలో పార్టీని ఆదుకున్న వారిని గుర్తించి న్యాయం చేస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని జగదీశ్వర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీబీపీ నేతలు పాల్గొన్నారు.

కవి ఆచార్య ఇనాక్‌కు సత్కారం..

ముషీరాబాద్, జూలై 7 : సమాజ హితమే లక్ష్యంగా నిర్మాణాత్మక రచనలు సాగించిన కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరుగుతున్న పద్మశ్రీ కొలకలూరిఇనాక్ సాహితీ సమాలోచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఏడో రోజు ఇనాక్ అనువాద సాహిత్యంపై ప్రసంగ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దత్తాత్రేయ ఆచార్య ఇనాక్‌ను సత్కరించి ప్రసంగించారు. గానసభ అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దీర్ఘాశి విజయభాస్కర్, ఆచార్య ఖాసిం, జంగంరావ్‌గౌడ్, డాక్టర్ జీవీ రత్నాకర్, సీతారత్నం, సంయుక్త పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రేణకా ఎల్లమ్మ, శ్రీ విజయ దుర్గాదేవి బ్రహ్మోత్సవాలు

కొత్తపేట, న్యూ మారుతీనగర్‌లోని శ్రీ రేణకా ఎల్లమ్మ, శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవార్ల ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 9వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. పూజల్లో శ్రీమాతా శక్తిపీఠం దేవి ఉపాసకులు, పీఠాధిపతి సోమ వెంకటమ్మ, సోమ యాదగిరి, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

మలక్‌పేట కాలనీలో మహిళా సంత ప్రారంభం

మహిళా సంతలో వస్తువులు కొనుగోలు చేస్తున్న కార్పొరేటర్ అరుణ, అనురాధ

సైదాబాద్, జూలై 7 : మలక్‌పేట కాలనీలో మహిళా సంతను ఏర్పాటు చేయడం అభినందనీయమని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మలక్‌పేట కాలనీలోని మహిళా సమాజం ఆవరణలో మహిళా రైతు సంతను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు స్వయంగా తయారుచేసిన వస్తువులను, పదార్థాలను విక్రయించడానికి వేదికగా ఈ సంత ఉపయోగపడుతుందన్నారు. మహిళా సమాజం అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ ..కాలనీవాసులకు స్వయంగా రైతులు పండించిన కూరగాయలు, గో అధారిత ఉత్పత్తులు, దుస్తువులు, చీరలు, బియ్యం వంటి నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాజం వైఎస్ ప్రెసిడెంట్ చింతా సుబ్బాలక్ష్మి, జనరల్ సెక్రటరీ శిరీష, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వాణి ఉడిపి, కల్పన పాల్గొన్నారు.

కరణ్‌బాగ్ కాలనీ అసోసియేషన్ బాధ్యతల స్వీకరణ

పదవీ బాధ్యతల స్వీకరణలో కరణ్‌బాగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

సైదాబాద్, జూలై 7 : కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గం ఆదివారం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడిగా శ్రీకారం శ్రీనివాస్ మాల్యాద్రి, ఉపాధ్యక్షుడిగా రాజ నర్సింహారెడ్డి, జనరల్ సెక్రటరీగా గడ్డం సుదర్శన్, కోశాధికారిగా వి. శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఆర్. భరత్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సి. కృష్ణ, కె.వసంతరావు, జి. శరత్‌కుమార్, జి. రవిచంద్ర, విజయ్‌కుమార్ గుప్తా, ఎన్. వేణుగోపాల్ రావు, కార్యవర్గ వర్గ సభ్యులుగా బి. శ్రీహరి, జమీల్, సి. విజేత, ఆర్. మాలతమ్మ, పి. లక్ష్మీకుమారిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని కాలనీవాసులను సత్కరించారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కందుకూరు, జూలై 7 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహామాదిగ, అధికార ప్రతినిధి కండరి కర్నాకర్ యాదిగలు కోరారు. 30ఏండ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ..అనాదిగా మాదిగలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, నర్సింహ, పరంజ్యోతి,రవి, కిరణ్, ప్రతాప్,ప్రసన్న, ప్రసాద్, నర్సింహా, రాములు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య సెల్ టవర్ వద్దు

ద్వారాకామయినగర్ కాలనీలో నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి , స్థానికులు

హయత్‌నగర్, జూలై 7 : జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరాదని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి నిరసన వ్యక్తంచేశారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ద్వారకామయినగర్ కాలనీలో జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మిస్తున్నారని కాలనీవాసుల సమాచారం మేరకు వారితో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మిస్తే ప్రజలకు రేడియేషన్ వల్ల అనారోగ్య సమస్యలు, పలు రకాల వ్యాధులు సంభవించే ప్రమాదముందన్నారు. సెల్ టవర్ చుట్టుపక్కల కాలనీల్లో చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, హార్ట్ పేషెంట్లున్నారని, సెల్ టవర్ వల్ల వీరి ఆరోగ్యానికి పెను ప్రమాదముందన్నారు. సెల్ టవర్ పర్మిషన్‌ను రద్దు చేసి నిర్మాణ పనులను వెంటనే నిలిపివే యాలని టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సీసీపీలకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రభులింగం, సెక్రటరీ ప్రవీణ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జనార్దన్, శ్రీధర్, రాజు, శ్రీధర్‌రెడ్డి, క్రిష్ణ, సాగర్, సరస్వతి, ఉమా యాదవ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం

ముషీరాబాద్, జూలై 7: భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) తెలంగాణ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగింది. టీయూసీఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సంజయ్ సింఘ్వీ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షులు ఎస్ ఎల్ పద్మ, హన్మేశ్ పాల్గొన్నారు.

28న మన్సూరాబాద్‌లో బోనాలు



మన్సూరాబాద్‌లో బోనాల ఉత్సవాల ఏర్పాట్లను వివరిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

మన్సూరాబాద్, జూలై 7: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఈ నెల 28న బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మాజీ కార్పొరేటర్, పోచమ్మ దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఆలయ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వ హించి ..బోనాల ఉత్సవాల తేదీలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని స్వయంభూ పోచమ్మ దేవాలయం ఎంతో మహిమ కలదని.. ప్రతి ఏటా బోనాల ఉత్సవాలకు సుమారు 10 వేల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23న అమ్మవారిని శాకాంబరి దేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించనున్నట్లు , 26న అమ్మవారికి శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయం కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్లు పోచబోయిన గణేశ్‌యాదవ్, నాంపల్లి శంకరయ్య, సభ్యులు కొప్పుల జనార్దన్‌రెడ్డి, ఎన్. క్రిష్ణ, కొప్పుల ఉపేందర్ రెడ్డి, బి.యాదయ్య, ఎన్.శ్రీరాములు, రాజేందర్‌గౌడ్, హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

కనకాల కట్టమైసమ్మకు తొలి బోనం



తొలి బోనం ఉత్సవాల్లో కుమ్మరి సంఘం నాయకులు , భక్తులు

కందుకూరు, జూలై 7 : కుమ్మరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్ వద్ద కనకాల కట్టమైసమ్మకు కుమ్మరులు తొలిబోనం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి 51బోనాలను సమర్పించారు. సంఘం నాయకులు బాలయ్య, జయమ్మ రాజు, నరేశ్‌లు మాట్లాడుతూ.. బోనాలను ప్రతి ఒక్కరూ మట్టి కుండల్లో చేయాలని కోరారు. మట్టి కుండల్లో బోనాలను చేసినట్లయితే కుమ్మరు లను ఆదుకున్న వారవుతారని తెలిపారు. తమ తొలి బోనాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ విజయలక్ష్మిలు హాజరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుధాకర్,సురేశ్, రాజు,బొడ్డుపల్లి రవి, నాయకులు పాల్గొన్నారు.

సముద్ర నానీలు పుస్తకావిష్కరణ

రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శివకృష్ణ కొక్కుల రచించిన సముద్ర నానీలు పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాహితీవేత్త తెలుగు యూనివర్సిటీ పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య ఎన్. గోపి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ వ్యవస్థాపకుడు ముద్దాళి రఘురాం పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

కొత్తపేట , మోహన్‌నగర్‌లో ఆగస్టు 11న బోనాల జాతర

కొత్తపేటలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో జరిగిన అఖిల పక్ష కమిటీ సమావేశంలో ప్రకాశ్‌గౌడ్ , నాగేశ్వర్‌రావు, తదితరులు

ఎల్బీనగర్, జూలై 7 : కొత్తపేట, మోహన్‌నగర్ గ్రామాల్లో బోనాల జాతరను ఆగస్టు 11న నిర్వహించనున్నట్లు కొత్తపేట గ్రామ అఖిల పక్ష కమిటీ నిర్ణయించింది. కొత్తపేటలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ప్రసన్న మహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రామ అఖిలపక్ష ముఖ్య నాయకుల సమావేశంలో బోనాల ఉత్సవాలపై ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకున్నారు. కొత్తపేట గ్రామంలోని శ్రీ మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటుగా మోహన్‌నగర్ శ్రీ చిత్తారమ్మ, పోచమ్మ దేవాలయాల్లో ఆగస్టు 11న బోనాల ఉత్సవాలను నిర్వహించడంతో పాటుగా 12న ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

అదే విధంగా శ్రీ ప్రసన్న మహంకాళి దేవాలయ వార్షికోత్సవాన్ని ఆగస్టు 7 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది. ఆగస్టు 10న గ్రామ బొడ్రాయికి పూజా మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తపేట అఖిల పక్ష నాయకులు తోట శ్రీనివాస్ యాదవ్, తోట కృష్ణ, సురేశ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మహేందర్ యాదవ్, లింగాల రాహుల్ గౌడ్, వజీర్ గోపి గౌడ్, కొయిగూర రమేశ్ గౌడ్, వీరేశ్ గౌడ్, కాటసాగర్ గౌడ్, కంఠం శ్రీనివాస్, తావుల బాబు, కొమ్ము బాబు, మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

● కొత్తపేట గౌడ సంఘం సభ్యులు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సురమాంబ, శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆగస్టు 5 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ ప్రసన్న మహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావులు తెలిపారు. చివరి రోజు సురమాంబ, కంఠ మహేశ్వరస్వామికి బోనాలను సమర్పిస్తామని తెలిపారు.

పార్కింగ్ స్థలంలో అక్రమ నిర్మాణాలను కూల్చండి..

న్యాయస్థానం ఆదేశాలను, జీహెచ్ ఎంసీకి చేసిన ఫిర్యాదుల ప్రతులను చూపిస్తున్న ఎలైట్ హిల్స్ రెసిడెన్సీ అపార్టుమెంట్ వాసులు

సైదాబాద్, జూలై 7 : అపార్టుమెంట్ పార్కింగ్ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే అధికారులు కూల్చివేయాలని అపార్టుమెంట్‌వాసులు కోరారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ.. సైదాబాద్ డివిజన్, వెంకట్రాదినగర్ కాలనీ, రాక్‌చర్చ్ సమీపంలో ని ఎలైట్‌హిల్స్ రెసిడెన్సీ అపార్టుమెంట్ పార్కింగ్ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్ డీసీ, టౌన్ ప్లానింగ్ అధి కారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వాపోయారు. గతంలో ఇదే వ్యక్తి ఇక్కడే అక్రమ నిర్మాణాలు చేపట్టగా న్యాయస్థానం ఆదేశాలతో మూడు సార్లు కూల్చివేశారని తెలిపారు. అక్రమ నిర్మాణాలు కూల్చకుంటే జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

ఎరుకల జాతిని దత్తత తీసుకోవాలి

రవీంద్రభారతి, జూలై 7 : తెలంగాణ ఎరుకల జాతిని సీఎం రేవంత్ రెడ్డి దత్తత తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆదివాసీ, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ.. ఎరుకల జాతి అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలోమొగులయ్య, ఎల్లయ్య, మదన్, సాయిరాం, సంజీవ్ పాల్గొన్నారు.